# సిర్గాపూర్‌లో సైబర్ నేరం

**-ఓఎల్ఎక్స్‌లో కెమెరా చూశాడు.. 1లక్ష 23 వేలు నష్టపోయాడు**

**సిర్గాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:**
ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకే కెమెరా ఉందని చూసిన ఓ ఫొటోగ్రాఫర్ ఏకంగా 1 లక్ష 34వేల రూపాయలు పోగొట్టుకున్న సంఘటన మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం...సిర్గాపూర్‌కు చెందిన పవన్‌కుమార్ గ్రామంలో ఫొటో స్టూడియో నడుపుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఇటీవల ఓఎల్ఎక్స్‌లో ఒక కెమెరా తక్కువ ధరకు దొరుకుతుందని ఆన్‌లైన్‌లో చూసి సదరు వ్యక్తితో ఫోన్‌లో మాట్లాడి హైదరాబాద్‌కు చేరుకుని కెమెరాను చూసి బాగుందనుకుని కెమెరా కొనేందుకు సదరు వ్యక్తి చెప్పిన విధంగా 1లక్ష 34వేల రూపాయలను ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫర్ చేశాడు. డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేశాక సదరు వ్యక్తి ఫోన్ స్విచ్ ఆఫ్ అని వస్తుండటంతో తను సైబర్ నేరానికి గురూనట్టు గ్రహించి 1930కి కాల్ చేయగా 78 వేల రూపాయలను హోల్డ్‌లో మిగిలిపోయాయి. తన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పవన్‌కుమార్ పేర్కొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# వృద్ధాప్య పింఛను మంజూరు చేయించండి

**-జిల్లా కలెక్టర్‌తో వృద్ధ దంపతులు**

**చౌటకూరు, జనవరి 22, ప్రభాతవార్త:**
తమను ఆదుకునే వారు కరువయ్యారని, నిత్యం అర్ధాకలితో రోజులు గడుపుతున్నామని దళిత వర్గానికి చెందిన వృద్ధదంపతులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతిని ప్రాదేయపడ్డారు. బద్రిగూడెంలో నిర్వహించిన గ్రామసభను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్‌కు మండల పరిధిలోని ఉప్పరిగూడెం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు చిలిపిచెట్టి అలివేలమ్మ, రాములు కలుసుకుని తమకు పింఛను మంజూరు చేయించాలని వినతి చేశారు. వృద్ధ దంపతుల ఒక్కగానొక కుమారుడు రెండు దశాబ్దాల క్రితమే మృతి చెంది ఉండటంతో దంతపుల జీవన బతుకు బారమైంది. వృద్ధ దంపతుల దుర్భర స్థితిని గమనించిన కలెక్టర్ అక్కడే ఉన్న ఆర్‌డిఓ పాండుతో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులతో చర్చించి వృద్ధులలో ఒకరికి పింఛను మంజూరే అయ్యేలా చూడాలని ఆదేశించారు.


బద్రిగూడెం గ్రామ సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**-బద్రిగూడెంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**చౌటకూరు, జనవరి 22, ప్రభాతవార్త:** అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. బుధవారం మండలపరిధిలోని బద్రిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీ నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందచేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ సభలో ప్రకటించిన వారిలో అర్హులకు సంక్షేమ పథకాలు మంజూరు కాకుంటే మరో మారు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. వ్యయసాయ భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకింద ఒక్కో విడత రూ. 6వేల చొప్పున రెండు విడతలు రూ. 12 వేలు అందచేయడం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. తహసీల్దార్, మున్సిపల్ కార్యాయాలు, ప్రజాపాలన కేంద్రాలలో అర్హులైన వారు సంక్షేమ పథకాలు అందుకునేందుకు ధరఖాస్తులు అందచేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**-ఎల్లపూర్ గ్రామసభలో అదనపు కలెక్టర్ నగేష్**


మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**పాపన్నపేట, జనవరి 22, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని మెదక్‌జిల్లా అదనపు కలెక్టర్ మంచు నగేష్ అన్నారు.బుధవారం మండలపరిధిలోని ఎల్లపూర్ గ్రామంలో నిర్వహించి గ్రామసభకు అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డారు. 162 గ్రామపంచాయతీలలో గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 26వ తేదీనుంచి సంక్షేమ పథకాలను లబ్దిదారులకు పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి వ్యవసాయ భూమిలేకుండా 2023-24లో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామిలో పనులు చేసి ఉన్న వ్యవసాయ కూలీలకు నెలకు వేయి రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద పంపిణి చేయనున్నామన్నారు. రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు నిరంతరం కొనసాగే ప్రక్రియ అని పేర్కొన్నారు. అర్హులై ఉండి పథకాలు మంజూరు కాకుంటే మరో మారు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు. గ్రామ సభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ఎంపిడిఓ చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విష్ణువర్ధన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 22, ప్రభాతవార్త :**
జిల్లాలోని ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్‌గా పేరు నమోదు చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఓటరు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులపై అవగాహన నేషనల్ లైక్ ఓటింగ్ ఫర్ షూర్ పేరుతో ఓటరు చైతన్య ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. సమాజాభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన పెంచి, ఓటరుగా పేరును నమోదు చేసుకోవడంలో ఉత్సాహాన్ని కలిగించడమే కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ఈ ప్రచార రథం జనవరి 22 నుండి జనవరి 25 వరకు జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో తిరుగుతుంది అన్నారు. నాలుగు రోజుల్లో ప్రచార రథంతో పాటు తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నెల 25న,15 వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ర్యాలీ కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లాలో ఓటర్ నమోదు ప్రక్రియపై సందేహాలు ఉన్నవారు లేదా సమాచారం కావాలనుకుంటే, టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు కాల్ చేసి వివరాలను తెలుసుకోవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పద్మజ రాణి, ఏఓ పరమేష్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఆంటోని, టీఎస్ ఎస్ కళాకారులు, సంబంధిత అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్

# ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరూ పాటించాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**


మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 22 ప్రభాతవార్త:**
రోడ్డు భద్రత అనేది అందరి సమిష్టి బాధ్యత అని, ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని జూనియర్ కళాశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీని కలెక్టర్ రాహుల్‌రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రోడ్డు భద్రతా నియమాలకు సంబంధించిన ప్లకార్డులు పట్టుకుని జూనియర్ కళాశాలనుండి రాందాస్ చౌరస్తావరకు భారీ ర్యాలీలో పాల్గొన్నారు.విద్యార్థినీ విద్యార్థులు ప్రమాదాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై "ట్రాఫిక్ నిబంధనలు పాటించండి.. ప్రమాదాలను అరికట్టండి", "హెల్మెంట్ ధరించడం మన ప్రాణానికి ఎంతో రక్షణ" విద్యార్థినీ విద్యార్థుల నినాదాలతో పురవీధులు మారుమోగాయి. ర్యాలీ ప్రజల్లో చైతన్య దిశగా కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, ప్రాణం చాలా విలువైనదన్నారు. రోడ్డుభద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. మోటార్ సైకిల్ మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పకుండ హెల్మెట్‌ను ధరించాలని, మద్యం తాగి వాహనం నడపరాదని, ఓవర్ స్పీడింగ్, ఓవర్ టేకింగ్ చెయ్యరాదని చెప్పారు. తల్లితండ్రుల చేతుల్లో విద్యార్థుల భవిష్యత్తు ఉంటుందన్నారు. మీ తల్లిదండ్రులకు బైక్ నడిపే టప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని విద్యార్థులు చెప్పాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివిధ పాఠ్యాంశంగా చేర్చారని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కచ్చితంగా లెఫ్ట్ సైడ్ నుండి వెళ్ళాలని కోరారు. వాహన దారులు ట్రాఫిక్ సిగ్నల్ పాటించకుండా జంప్ చేస్తున్నారని, దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. సినిమాలో మాదిరిగా యువకులు స్టంట్స్ చేస్తూ బైక్ విన్యాసాలు చేయద్దన్నారు. సినిమా కేవలం వినోదం కోసమేనని భావించాలని చెప్పారు. ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధంలో మరణించిన దానికంటే కూడా రోడ్డుప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ఎక్కువ ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్టూడెంట్ లైఫ్ నుండి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే హాస్పిటల్‌కు తరలించాలని కోరారు. స్కూల్‌లో పాఠాలు నేర్చుకునేటప్పుడే రోడ్డు భద్రతా నియమాలు నేర్చుకోవాలని కోరారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా నియమాల కోసం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా 20 శాతం మరణాలు జిల్లాలో తగ్గాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. వెంకటస్వామి, ఆర్ అండ్ బీ ఈఈ సర్దార్ సింగ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఎంఈవో నీలకంఠం, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు శ్రీలేఖ, శ్రీనివాస్, సంబంధిత అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల్లో సిబ్బంది నియామకానికి చర్యలు

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి**

**రామాయంపేట, జనవరి 22, ప్రభాతవార్త :** జిల్లాలోని లైబ్రరీలలో సిబ్బంది నియామకానికిగాను కృషి చేస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి పేర్కొన్నారు. ఆమె బుధవారం నాడు రామాయంపేటలోని గ్రంథాలయాన్ని తనిఖీచేసి విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో మొత్తం 16 మండలాల్లో లైబ్రరీలు ఉండగా, మిగతా మండలాల్లో ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పలు గ్రంథాలయాలకు అదనంగా పుస్తకాలు సరఫరా చేస్తామని ఆమె పేర్కొన్నారు. అన్ని లైబ్రరీలకు రెగ్యులర్‌గా నిధులు మంజూరువుతున్నాయని, ఈ నెలలో మాత్రం అనివార్య కారణాల మూలంగా నిధుల మంజూరు ఆలస్యమైందని ఆమె పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో అన్ని లైబ్రరీల్లో తీవ్రస్థాయిలో సిబ్బంది కొరత ఉందని, త్వరలో ఈ సమస్య పరిష్కారానికిగాను కృషి చేస్తున్నామని, అవసరమైన లైబ్రరీలకు ర్యాక్స్, కుర్చీలు, రీడింగ్ చెయిర్స్ సరఫరా చేయడానికి రూ.3 లక్షలతో కొనుగోలు చేశామని ఆమె వెల్లడించారు.

## కుకునూరుపల్లిలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ సమావేశం

**కొండపాక, జనవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు అనుముల సంపత్‌రెడ్డి అధ్యక్షతన ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు ఎలేశ్వరం నాగరాజు ఆధ్వర్యంలో సంవిదాన్ గౌరవ్ అభియాన్ నిర్వహించారు. సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పాపగాని సదానంద గౌడ్, రెడ్డమైన నాగరాజు, దాసరి స్వామి, బోనాల రాజు, కూరెళ్ల నాగేందర్‌రెడ్డి, గట్టు అనిల్, గుర్రాల స్వామి, తూడుం నాగజ్యోతి, డాకురి స్వామి, నాయకులు పాల్గొన్నారు.

## జపాన్ కరాటే ఇంటర్నేషనల్ డిప్లమా అందుకున్న ఆంజనేయులు

**జగదేవ్‌పూర్, జనవరి 22 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన రాచకొండ ఆంజనేయులు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్నేషనల్ ట్రైనింగ్ క్యాంపులో ఇంటర్నేషనల్ డిప్లమాను అందుకున్నారు. క్యాంపులో అమెరికా, న్యూజిలాండ్, జపాన్, శ్రీలంక, థాయి లాండ్, ఆస్ట్రేలియా నుంచి 1500 మంది బ్లాక్‌బెల్ట్ మాస్టర్స్, విద్యార్థులు పాల్గొనగా అందులో సిద్దిపేట జిల్లా నుండి రాచకొండ ఆంజనేయులు జపాన్ కరాటే ఇంటర్నేషనల్ డిప్లమా అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు ఇంటర్నేషనల్ డిప్లమా, మెమొంటోను హిరయామాశిహాన్, హిరోసి సెన్సయ్ చేతుల మీదుగా అందుకోవడం గర్వంగా ఉందన్నారు.


రేషన్ కార్డు కోసం దరఖాస్తును నర్సారెడ్డికి అందజేస్తున్న మహిళ

## ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తాం

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**

**గజ్వేల్, జనవరి 22 (ప్రభాతవార్త):** సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 6, 7, 8, 9, 10 వార్డులలో జరిగిన గ్రామసభలను పరిశీలించారు. స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పదిసంవత్సరాల వ్యవధిలో కెసిఆర్‌ను నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. అభివృద్ధి పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని, ఆ డబ్బు అంతా వారి జేబుల్లోకి వెళ్ళిందని విమర్శించారు. గజ్వేల్‌తో సంబంధంలేని ఇతర ప్రాంతాలనేతలు ఇక్కడ పెత్తనం చేయడంతో తీవ్రంగా నష్టపోయామన్నారు. పేదలు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేసే బాధ్యత తనపై ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,రేషన్‌కార్డులను అర్హులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జాబితాలో లేని పేదలు తిరిగి తమపేర్లను నమోదు చేసుకోవచ్చని, ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. రాజకీయ లబ్ది కోసమే బిఆర్ఎస్ నాయకులు రెచ్చగొడుతున్నారని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా పథకాలను వర్తింపజేయాలని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, పంజాల రమేష్‌గౌడ్, ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ వాహిద్, బిక్షపతి, గాడిపల్లి బలరాం, సమీర్ పాల్గొన్నారు.

# నమ్మకంతో గెలిపించిన ప్రజలకు న్యాయం చేయలేకపోయాం

**సంతోషంగా కాదు....బాధతోనే విరమణ చేస్తున్నాం.... అభివృద్ధి విషయంలో నిరాశతో ఉన్నాం... ప్రజలను క్షమాపణ కోరుతున్నాం....**

**మున్సిపాలిటీ పాలకవర్గం పదవీ విరమణ సమావేశంలో రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్**


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 22, ప్రభాతవార్త :** తమపై ఎంతో నమ్మకంతో గెలిపించిన రామాయంపేట పట్టణ ప్రజలకు ఈ ఐదేళ్ల పదవీ కాలంలో న్యాయం చేయలేకపోయామని, పట్టణ అభివృద్ధి విషయంలో నిరాశతో ఉన్నామని, ప్రజలను క్షమాపణ కోరుతున్నామని మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆవేదనతో తెలిపారు. బుధవారం రామాయంపేట మున్సిపాలిటీ పాలకవర్గం చివరి సమావేశం ఏర్పాటు చేసి, పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, తన ఆవేదనను వెల్లగక్కారు.తనతోపాటు పాలకవర్గమంతా ఎంతో ఉత్సాహంతో పదవులు చేపట్టిన ఈ ఐదేళ్ల కాలంలో అనుకున్నంతగా అభివృద్ధి చేయలేకపోయామన్నారు. ఎంతో నమ్మకంతో గెలిపించిన ప్రజలకు పూర్తి స్థాయిలో న్యాయం చేయలేకపోయామన్నారు. అందుకు చాలా బాధపడుతూ ఈ రోజు సంతోషంతో కాకుండా బాధతోనే పదవి విరమణ చేస్తున్నామని పేర్కొన్నారు. 2020 సంవత్సరం జనవరి నెలలో తాము ప్రమాణ స్వీకారం చేశామని, తరువాత రెండు నెలలకు కరోనా మహమ్మారి వల్ల ప్రపంచమే అతలాకుతలం అయిన సందర్భంలో సరైననిధులు మంజూరు కాకపోవడంతో కొంతమేర అభివృద్ధి చేయలేకపోయామన్నారు. కానీ కరోనాలో మాత్రం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలకవర్గ సభ్యుల సహకారంతో అన్ని సదుపాయాలు కల్పించామన్నారు. సుమారు 2600 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. సొంత కుటుంబసభ్యులే దూరంగా ఉంటున్న ఆ సమయంలో కౌన్సిలర్స్, సిబ్బంది సహకారంతో పట్టణంలో కరోనాతో మరణించిన 40 మందికి అంత్యక్రియలు సైతం నిర్వహించినట్లు పేరొన్నారు. అంతేకాకుండా జాతీయ రహదారిపైనుండి కాలినడకన వెళ్తున్న వలస కార్మికులకు స్థానిక అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో 60 రోజులపాటు, సుమారు 1లక్ష 20 వేల మందికి భోజనం పెట్టడం జరిగిందని, ఆ తృప్తి మాత్రం జీవితంలో మరవలేనిదని తెలిపారు. కాగా 2023లో పలు పథకాల కింద మున్సిపాలిటీకి 10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, అందులో 6 కోట్లన్నర రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టినా వాటికి బిల్స్ రాలేదని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు పలు అభివృద్ధి పనులకుగాను 50 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, ఆనిధులు తిరిగి మళ్లీపోయాయని తెలిపారు. అమృత ధార పథకం కింద మున్సిపాలిటీలో నీటి ఎద్దడి నివారణకు ఏడున్నర కోట్ల రూపాయలు కేంద్రం నుండి మంజూరు అయ్యాయని, ప్రస్తుత ఎంపీ రఘునందన్‌రావు చర్యతీసుకొని అట్టి నిధులను విడుదల చేయిస్తే... భవిష్యత్తులో మున్సిపాలిటీలో నీటి ఎద్దడి పూర్తిగా తీరిపోతుందని, అందుకు తాము పార్టీలకతీతంగా సహకరిస్తామన్నారు. గత ప్రభుత్వం హయాంలో రెవెన్యూ డివిజన్ మంజూరైనప్పటికీ, గెజిట్ మాత్రం ఇంతవరకు విడుదల కాలేదన్నారు. ప్రస్తుత మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రత్యేక చొరవతీసుకుంటే గెజిట్ కూడా సులభతరమవుతుందని, అందుకు తాము ఎమ్మెల్యేకు కూడా ఎల్లవేళలా సహకరిస్తామన్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి చేయలేకపోయిన నూతన మున్సిపాలిటీ భవనం, వైకుంఠధామం, పట్టణ మెయిన్ రోడ్డు లాంటి పలు పనులకు స్థానిక ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్‌రావు, ఎంపీ రఘునందన్‌రావులు మళ్లీపోయిన నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తారని తాము ఆశిస్తున్నామని, తమకు ఆ నమ్మకం కూడా ఉందని తెలిపారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో వారు ఎలాంటి అభివృద్ధి పనులు చేసిన తాము పార్టీలకతీతంగా వారికి పూర్తి స్థాయిలో సహకరిస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, బొర్ర అనిల్‌కుమార్, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె. అహ్మద్, నాయకులు చింతల యాదగిరి, చంద్రపు కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో వాగ్వాదానికి దిగుతున్న గ్రామస్తులు

# గ్రామసభలలో వాగ్వాదాలు

**అనర్హులను జాబితా నుంచి తొలగించాలని డిమాండ్**

**సిద్దిపేట అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టన నాలుగు పథకాలపై రెండో రోజు బుధవారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాల, మిట్టపల్లి, బూర్గుపల్లి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాలలో గ్రామ సభలు ప్రారంభం కాగానే ప్రతి పథకంలో అర్హుల లిస్టును అధికారులు చదువుతున్న క్రమంలో ప్రతి లిస్టులో అనర్హులు ఉన్నారంటూ వారి జాబితాను తొలగించాలంటూ పొన్నా, మిట్టపల్లి గ్రామాల్లో ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. పొన్నాలలో అడిషనల్ కలెక్టర్ గ్రామ సభలో పాల్గొని పథకాలది నిరంతర ప్రక్రియ అని అనర్హుల జాబితాను ఇస్తే లిస్టు నుంచి తొలిగిస్తామని తెలిపారు. సర్కారు అర్హులైన నిరుపేదలకు పథకాలను అందిస్తుందన్నారు. మిట్టపల్లి గ్రామంలో అర్హుల జాబితాను అధికారులు చదువుతుండగానే ప్రజలు ఒక్కసారి అధికారులపైకి దూసుకెళ్లారు. దీంతో అధికారులు తూతూ మంత్రంగా గ్రామ సభను మధ్యలోనే ముగించేశారు. ఆయా గ్రామసభలలో తహశీల్దార్ సలీం, ఎంపిఓ వేణుగోపాల్, వ్యవసాయ అధికారి శ్రీనాథ్, కాంగ్రెస్ నాయకులు కవిత, పిఎసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, ఆత్మకమిటీ మాజీ డైరెక్టర్ కనకమల్లయ్య, నాయకులు యాదగిరి, శ్రీనివాస్, బాల్‌రంగం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముని దయ దీవెన అందరిపై ఉండాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
జిల్లా కేంద్రంలోని సుభాష్‌రోడ్డులోగల హనుమాన్ దేవాలయంలో బుధవారం జరిగిన శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణోత్సంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయోధ్య శ్రీబాలరాముని ప్రతిష్ట జరిగిన రోజు సిద్దిపేటలో శ్రీ రాముని కళ్యాణం జరగడం సంతోషంగా ఉందన్నారు. శ్రీరాముని కృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అకాంక్షించారు. శ్రీరాముని దయ దీవెన అందరిపై ఉండాలని సీతా రామచంద్రస్వామిని వేడుకున్నారు. అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించిన నిర్వహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దీప్తినాగరాజు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దమ్మ ఉత్సవాలకు రండి...**
సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ఈనెల 30 నుంచి జరిగే పెద్దమ్మ ఉత్సవాలలో భాగంగా నిర్వహించే కళ్యాణోత్సవానికి రావాలని హరీష్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేశారు. అలాగే దుద్దెడలో వెలిసిన శ్రీ స్వయంభూ శంభూ దేవాలయంలో ఈనెల 24 నుంచి ప్రారంభం అయ్యే వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వానపత్రిక అందజేశారు.

## ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం

**డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్**

**సిద్దిపేట అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త :**
అధికారంలో ఉన్న 10 యేండ్ల కాలంలో ప్రజలను పట్టించుకొని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అధికారం పోగానే మొసలి కన్నీరు కారుస్తున్నారని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ మండిపడ్డారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 10 యేండ్ల కాలంలో రేషన్ కార్డు లేని నిరుపేదలకు రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని దశల వారిగా నెరవేర్చుకుంటూ ముందుకుసాగుతున్నారని తెలిపారు. పేదల సంక్షేమానికి సిఎం రేవంత్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తుంటే హరీష్‌రావు ఒర్వలేకపోతున్నారని తెలిపారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అందకుండా తన అనుచరులను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. హరీష్‌రావు ఎన్ని కుట్రలు, కుంతంత్రాలు పన్నిన సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి పేద వాడికి ప్రభుత్వ పథకాలు అందించి తీరుతామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కల్లూరి నర్సయ్య, గోనెపల్లి సంపత్, చాద్ పాషా, ఉడత నాగరాజు, ప్రశాంత్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

**వర్గల్, జనవరి 22 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన వర్గల్ మండలం గౌరారం రాజీవ్ రహదారిపై చోటుచేసుకుంది. గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి కథనం ప్రకారం... గౌరారం లోగల జనతా హోటల్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి రాజీవ్ రహదారి దాటుతుండగా సిద్దిపేట నుండి హైదరాబాద్ వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో అతడు రోడ్డుపై పడిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి సైతం తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. మృతి చెందిన వ్యక్తి సుమారు 60 సంవత్సరాలు వయస్సు, బ్లూ కలర్ స్వెటర్, బ్లాక్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. గౌరారం గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

**రూ.10,680నగదు, 6 మొబైల్‌ఫోన్స్ స్వాధీనం..ఆరుగురిపై కేసు నమోదు**

**వర్గల్, జనవరి 22 (ప్రభాతవార్త):** పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్‌ఫోర్స్,బేగంపేట పోలీసులు దాడి నిర్వహించిన సంఘటన బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధి నెంటూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. వర్గల్ మండలం నెంటూర్ గ్రామ శివారులోగల వ్యవసాయ క్షేత్రంలో నెంటూరు గ్రామానికి చెందిన మాసంపల్లి నరేష్, కిచ్చిగారి స్వామి, ఎర్రోళ్ల స్వామి, నాగులపల్లి మాధవరెడ్డి, మాసంపల్లి అశోక్,కిచ్చిగారి రాజులు పేకాట ఆడుతుండగా నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, బేగంపేట పోలీసులు దాడి నిర్వహించి పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.10,680 నగదుతో పాటు ఆరు మొబైల్ ఫోన్‌లు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## జహీరాబాద్‌కు చేరుకున్న పాత పంటల జాతర

**జహీరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**

సంక్రాంతి పర్వదినం రోజున న్యాల్‌కల్ మండలంలోని వడ్డి గ్రామంలో ప్రారంభమైన 25వ పాత పంటల జాతర న్యాల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాలమీదుగా బుధవారం జహీరాబాద్ పట్టణానికి చేరుకుంది. జహీరాబాద్ పట్టణంకు చేరుకున్న పాత పంటల జాతరను ఎస్ఐ కాశీనాథ్ పాత పంటల విత్తనాలతో అలంకరించిన ఎడ్లబండ్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వాగతం పలికారు. పట్టణంలోని డిడిఎస్ కేఫ్ ఎత్నిక్‌లో కొనసాగిన పాత పంటల జాతరను ఎస్ఐ కాశీనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేఫ్ ఎత్నిక్‌నుంచి రామ్‌నగర్‌వరకు ఆటపాటలతో, విత్తనాలతో అలంకరించిన ఎడ్లబండ్ల ఊరేగింపుతో పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి విద్య, జాతర కో-ఆర్డినేటర్లు వినయ్‌కుమార్, మంజుల, డిడిఎస్ సిబ్బంది అల్గోల్ నర్సమ్మ, జనరల్ నర్సమ్మ, చిన్న నర్సమ్మ, పూలమ్మ, అనురాధ, విజయలక్ష్మి, చుక్కమ్మ, శ్రీలయ, బాలయ్య, నర్సింలు, ప్రహ్లాద్, సంతప్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతారంలో గ్రామసభ


గ్రామసభలో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి సురేష్

**గుమ్మడిదల, జనవరి 22, ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండలం అనంతారం గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా పథకాలకు గ్రామప్రజల నుండి వివరాలు సేకరించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఎం. సురేష్ అన్నారు. ప్రస్తుతం అర్జీ పెట్టుకున్న వారి వివరాలు సేకరించి నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ పరిపాలన ప్రత్యేక అధికారి ఎం.సురేష్, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభ నిర్వహణ


గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, జనవరి 22 ప్రభాతవార్త:**

కొల్చారం మండలపరిధిలోని నాయిని జలాల్‌పూర్ గ్రామంలో బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి, ఆయాశాఖల అధికారులు రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమపథకాలకు ఎంపికైన వారి పేర్లను గ్రామసభలో అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్వేతకుమారి, ఏపీవో మైపాల్ రెడ్డి, ఎస్ఐ గౌస్, పంచాయతీ కార్యదర్శి మోనిక, ఎఫ్ఏ నాయిని సత్యనారాయణ, నాయిని లక్ష్మయ్య, కొప్పుల యేసురాజు, నాయిని వెంకట నర్సింహులు, దాసు నర్సింలు, దాసుకిషన్, వ్యవసాయ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాశాఖల అధికారులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం


సర్వీసు బుక్కులతో ఉపాధ్యాయులు

**కంగ్టి, జనవరి 22 ప్రభాతవార్త:**

పిఆర్‌టియు కంగ్టి మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో డిఎస్సీ 2024 ద్వారా నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయుల పరిచయ కార్యక్రమం పాల్గొని నూతన ఉపాధ్యాయులందరికి పిఆర్‌టియు సంగారెడ్డి జిల్లా సహకారం ద్వారా సర్వీస్ బుక్ ఉచితంగా అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి గుండు లక్ష్మన్, జిల్లా అధ్యక్షులు అకుల మాణయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ తులసీరాం రాథోడ్, జిల్లా పూర్వ అధ్యక్షులు దేవిసింగ్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మంజ్యానాయక్, అర్జున్‌చౌహాన్, అనిల్‌కుమార్, కిఫయత్‌అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు విఠల్‌రెడ్డి, నారాయణ, యశ్వంత్ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు శంశోద్దీన్, ధీరజ్‌కుమార్, మశ్చేందర్, మండల కార్యవర్గ సభ్యులు పాల్‌సుందర్, మురళీకృష్ణ, వినయ్‌కుమార్ రవీందర్ శ్రీశైలం, అనిల్, మహిళ అధ్యక్షురాలు అయేషా, సిద్ధిఖీ సంగ్‌శెట్టి, ఫేరోజ్‌అలీ, అంబాజీ పిఆర్‌టీయు కంగ్టి మండలశాఖ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తభవనాన్ని పరిశీలించిన జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్


కొత్తభవనాన్ని పరిశీలిస్తున్న గ్రంథాలయసంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

**వెల్దుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:**

వెల్దుర్తి శాఖ గ్రంథాలయ కొత్త భవనాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థులతో సుహాసినిరెడ్డి మాట్లాడారు. వెల్దుర్తి కొత్త గ్రంథాలయ భవనంలో 52వేల రూపాయల విలువగల ఫర్నిచర్‌ను కొత్తగా ఏర్పాటుచేస్తున్నామన్నారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ భవనంలో గల గ్రంథాలయంలో ఉన్న ఫర్నిచర్‌ను వారంరోజుల్లోగా కొత్త భవనంలోకి మార్చాలన్నారు. పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచుతామని చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ జిల్లా కార్యదర్శి వంశీకృష్ణ, నర్సాపూర్, వెల్దుర్తి, శివ్వంపేట, కొల్చారం శాఖ గ్రంథాలయాల లైబ్రేరియన్‌లు యాదగిరి, స్వామి, అర్చన, సావిత్రి రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, సుధాకర్ గౌడ్, మండల విద్యాధికారి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బొంతపల్లి న్యూ ల్యాండ్ పరిశ్రమ కార్మికుల విరాళం

-25న భారీ బహిరంగ సభ
-వేలాది మందితో ప్రదర్శన
-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్య


సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదానికై విరాళాలను అందజేస్తున్న న్యూల్యాండ్ పరిశ్రమ కార్మికులు

**గుమ్మడిదల, జనవరి 22, ప్రభాతవార్త:**

గుమ్మడిదల మండలం బొంతపల్లిలోని న్యూ ల్యాండ్ పరిశ్రమ కార్మికులు సిపిఎం రాష్ట్ర మహాసభల జయప్రదానికై విరాళాలను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.రాజయ్యకు బుధవారం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలు తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు నిర్ణయించే మహాసభలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులు అన్నీ లోతుగా విశ్లేషించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పోరాట యోధులు, ప్రజా సమస్యలపై నిరంతర పోరాడే నాయకులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ప్రజల జీవన స్థితిగతులపై లోతుగా చర్చ ఉంటుందని, అలాగే భవిష్యత్తులో ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాల పంతా నిర్ణయం జరుగుతుందని అన్నారు. ప్రత్యామ్నాయ విధానాలపై చర్చ జరుగుతుందని, ఈదేశంలో, రాష్ట్రంలో ప్రత్యామ్నాయ విధానాలు జరిపే ఏకైక రాజకీయ పార్టీ సిపిఎం అని, గతంలో బెంగాల్, కేరళ, త్రిపుర రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ విధానాలను అమలుపరిచిన చరిత్ర సిపిఎంకు ఉందని అన్నారు. మిగతాపార్టీలు ఏవీకూడా ప్రత్యామ్నాయ విధానాలు అమలు చేయలేదని, ప్రజల ఎజెండా అమలు చేయరని ఆయన తీవ్రంగా దయ్యబట్టారు. పాలకులు ఈ రోజు దేశంలోని ప్రజల సమస్యలు పట్టించుకోవట్లేదని, నిరుద్యోగం, పేదరికం, ఆత్మహత్యలు, కార్మికులు, రైతులు, కూలీలు, మధ్య తరగతి, ఉద్యోగస్తులు ఎవరి సమస్యలు పట్టించుకోవడం లేదని, దళితులు, గిరిజనులు, మహిళలు సామాజిక తరగతుల సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదని అన్నారు. మొదటి రోజు భారీబహిరంగసభకు ముఖ్యఅతిథిగా బృందా కరత్ హాజరవుతున్నారని అన్నారు. మొదటి రోజు ఐబి నుంచి భారీప్రదర్శన వేలాదిమందితో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎస్. వెంకటేష్ గౌడ్, జనరల్ సెక్రటరీ జి.శ్రీధర్ రావు,వైస్‌ప్రెసిడెంట్ టి.నరసింహగౌడ్, జాయింట్ సెక్రెటరీ ఎస్.దేవేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎగ్జి క్యూటివ్ మెంబర్స్ డి.హుస్సేన్, ఎన్.వీరేశం, బి. గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు చాలా కీలకం

-అందోలు తహసీల్దారు విష్ణుసాగర్


ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

**జోగిపేట, జనవరి 22, ప్రభాతవార్త:**

ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జోగిపేటలో కళాకారుల ఆధ్వర్యంలో బుధవారంనాడు ఓటరు అవగాహన కార్యక్రమాన్ని కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని బస్టాండు, క్లాక్‌టవర్ ప్రాంతాల్లో కళాకారుల వాహనంలో ఆటపాటలతో ఓటరు అవగాహన కల్పించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహశీల్దారు విష్ణుసాగర్ సూచించారు. అలాగే ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు ఎంతో శక్తివంతమైనదని పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటి తహశీల్దారు చంద్రశేఖర్, కళాకరులు కొమ్ములు, శేఖర్‌గౌడ్,నేనావత్ మదన్‌సింగ్, నేనావత్ రవీందర్, నల్లవాగుల శశిప్రియ, ధరావత్ రాజు, చమంతి ఆగమయ్య, మామిడి సాయిలులు తదితరులు పాల్గొన్నారు.

## సాగులో మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు

-ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ

**జోగిపేట, జనవరి 22,ప్రభాతవార్త:**

సాగులో మెళకువలు, యాజమాన్య పద్ధతులను పాటించటంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ రైతులకు వివరించారు. మంగళవారంనాడు మండల పరిధిలోని చింతకుంటలో వ్యవసాయశాఖ అధికారులతో కలిసి పంటపొలాలను పరిశీలించారు. ఈయాసంగిలో పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రతలను ఆయన వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో నాటువేసిన పొలాన్ని అప్పుడప్పుడు ఆరబెట్టాలని తెలిపారు. వరి నాటువేయడానికి ముందు రైతులు సింగిల్ సూపర్‌పాస్పేట్ అనే ఎరువును పొలమంతాచల్లి కలియ దున్నుకోవటంవల్ల లోపలక్షణాలు రాకుండా నిరోధించగలమని తెలిపారు.

ఈకార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత ఉద్యానవన పంటలలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. ఇందులో అందోలు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమాదేవి, ఏఇఓ లక్ష్మీకాంత్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో మెగా జాబ్ మేళా

-టిఎస్‌ఐడిసి మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్

**జహీరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**

జహీరాబాద్ ప్రాంత యువతకు ఉపాధి కల్పించేందుకు మాజీమంత్రి స్వర్గీయ మమహ్మద్ ఫరీదుద్దీన్ జ్ఞాపకార్థం ఈనెల 23వతారీఖున పట్టణంలోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో గ్రాండ్ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు టిఎస్‌ఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలవరకు జాబ్‌మేళా కొనసాగుతుందన్నారు. డెక్కన్ బ్లాస్టర్ సామాజిక కార్యకర్త ముహమ్మద్ ఇమ్రాన్ మొహియుద్దీన్, మనన్‌ఖాన్ పర్యవేక్షణలో జాబ్‌మేళా కొనసాగుతుందన్నారు. జాబ్‌మేళాలో 100కుపైగా ఐటి కంపెనీలతో పాటు వివిధ కంపెనీల యజమానులు, ప్రతినిధులు పాల్గొంటున్నట్లు వివరించారు. బ్యాంకింగ్, ఫార్మా, వ్యవసాయం, అకౌంటెంట్, ఇంజనీరింగ్, ఉపాధ్యాయ ఉద్యోగాలు, అమ్మకాల ఉద్యోగాలు, ఫార్మసీ లాంటి అన్ని ప్రొఫెషనల్ కోర్సులు లాజిస్టిక్ ఉద్యోగాలు, కారు డ్రైవింగ్ ఉద్యోగాల కొరకు మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని మహ్మద్ తన్వీర్ సూచించారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీచేసిన జిల్లాకలెక్టర్

-వైద్యసేవలపై రోగులతో మాట్లాడిన జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్


ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**నర్సాపూర్ జనవరి 22. ప్రభాతవార్త :**

నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు మంచి వైద్య సేవలందుతున్నాయని పేర్కొంటు ఈ ఆసుపత్రిలో మందులకొరత లేదని జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆస్పత్రి మొత్తం అన్నివార్డులు పరిశీలించి సిబ్బంది, హాజరు పట్టికలు, స్టాక్ రిజిస్టర్లు, రోగులు చికిత్స పొందే వార్డులు పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వార్డులో పర్యటించి రోగులతో మాట్లాడుతూ ఈ ఆసుపత్రిలో వైద్యం ఏవిధంగా చేస్తున్నారని అదేవిధంగా మందులు ఇస్తున్నారా లేక బయటకు రాస్తున్నారా అని ఆరాతీశారు. ఇందుకు రోగులు తమకు ఈ ఆసుపత్రిలో వైద్యం మంచిగానే అందుతుందని మందులుకూడ ఇస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు లేక రోగులు అవస్థలు పడుతున్నారని కొందరు అవాస్తవమైన వార్తలు వ్యాప్తి చేయడం వీటిపై స్పందించి ఆసుపత్రిని ఆకస్మిక పరిశీలన చేయగా ఇది కేవలం అసత్యకథనమని తేలిందని ఇందులో వాస్తవాలు లేవని కలెక్టర్ రాహుల్‌రాజ్ స్పష్టం చేశారు. ఈ ఆసుపత్రిలో సమర్థవంతంగా వైద్యులు తమ వైద్యసేవలు నిర్వహించడం జరుగుతుందని ఎటువంటి లోటుపాట్లు లేవన్నారు. ఈమేరకు రోగులు తమంతట తాము చెప్పడం చూస్తే ఆసుపత్రి సిబ్బంది చాలా బాగా పనిచేస్తున్నారని అర్థమవుతుందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డాక్టర్లు, సిబ్బంది విధినిర్వహణపై నిఘానేత్రాల ద్వారా సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి పర్యవేక్షణ చేయడం జరుగుతుందని వివరించారు. ప్రజలకోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్లను ఈసందర్భంగా అభినందించారు. డాక్టర్ల మనోధైర్యం దెబ్బతినే విధంగా అసత్య ప్రచారాలు చేస్తే ఇకపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ పావని, డాక్టర్ మీర్జానజీబ్‌బేగ్, ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమపథకాలు అర్హులందరికీ అందుతాయి

-గ్రామ సభలో డిఈఓ వెంకటేశ్వర్లు

**సిర్గాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పడపల్ లక్ష్మణ్ నాయక్ తండాలో నిర్వహించిన గ్రామ సభకు డిఈఓ ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. గ్రామ సభలో ప్రకటించిన లిస్ట్‌లో తమ పేర్లు లేకుంటే అర్హులై ఉంటే మరో మారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మణ్‌నాయక్‌తండా గ్రామసభలో మాట్లాడుతున్న డిఈఓ వెంకటేశ్వర్లు

# గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణ


దరఖాస్తులు స్వీకరిస్తున్న మండల అధికారి ఎంపీడీఓ సత్తయ్య

**కంగ్టి, జనవరి 22, ప్రభాతవార్త:**

కంగ్టి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. సుక్కల్‌తీర్థ్ గ్రామ స్పెషల్ అధికారిగా మండల ఎంపీడీఓ సత్తయ్య అలాగే స్థానిక సబ్‌ఇన్స్‌పెక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన లబ్ధిదారుల వారికీ రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గురించి క్లుప్తంగా వివరించారు. సుక్కల్‌తీర్థ్ గ్రామంలో నూతనంగా 63కొత్త రేషన్‌కార్డులు వచ్చాయని, రేషన్‌కార్డులో 27మంది పేర్లు నమోదు చేసుకోవాలని, అదేవిధంగా గ్రామానికి 177 మంది ఇళ్లకు అర్హత ఉన్నారని, అలాగే 14 మందికి ఇంటిస్థలాలు లేవని దరఖాస్తును పంపామన్నారు. కొందరికి రానివారు మరల కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఈప్రక్రియ నేటితో కాకుండా, శుక్రవారం వరకు మండల పరిధిలో నిర్వహించే గ్రాభ సభకు అంతవరకూ దరఖాస్తును ఇచ్చుకోవచ్చని తెలియపర్చారు. అలాగే వ్యవసాయ అధికారి రాంతీర్థ్ క్లస్టర్, ఏఈఓ సంతోష మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి, రైతుభరోసా, ఇస్తుందని, ఎలాంటి అపోహలు నమ్మవద్దని, సర్వేనెంబర్ల వారీగా వారి రైతుల పేర్లను చదివి వినిపించారు. గత కొన్ని రోజుల నుంచి పట్టాదారు భూమి అమ్మిన,కొన్నటు వంటి భూములకు ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 13 వచ్చాయని, మరల 10మంది ఆత్మీయ భరోసాకు దరఖాస్తు ఇచ్చారని పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు సురేష్‌పాటిల్, బాబుమియా, మహిపతిపాటిల్, వెంకట్‌రావుపటేల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

**ఝరాసంగం, జనవరి 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువుదీరిన శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేలు అమృత గుండంలో పాదప్రక్షాళన చేసుకున్నాక ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా శాసన సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకుల శాసన సభ్యులకు ఆశీర్వచనాలుచేసి తీర్థప్రసాదాలు అందచేసి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, మాజీ సర్పంచ్ జగదీశ్వర్, ఆలయ కమిటి మాజీ చైర్మన్ నీట వెంకటేశం గుప్తా, నాయకులు నామా రవికిరణ్, ఎంపి నాగన్న, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమపథకాలు అందిస్తాం


గ్రామసభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి రఘుబాబు

**మనూర్, జనవరి 22, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని మండల ప్రత్యేక అధికారి రఘుబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రానాపూర్, ఉసిరికేపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈసందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ గ్రామసభలో చదివి వినిపించిన లిస్టులో తమ పేర్లు లేకుంటే అర్హులై ఉంటే మరో మారు దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ వంకరయ్య, ఏపిఓ సాహెదు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుభాష్‌రావుపాటిల్, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దశరథ్

**చౌటకూరు, జనవరి 22, ప్రభాతవార్త:**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహిస్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తార్థాన్‌పల్లిలో నిర్వహించిన గ్రామసభలో నత్తి దశరత్ పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు. అర్హత ఉన్నవారి పేర్లు సభలో చదివి వినిపించుంటే మారు ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, రెవిన్యూ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సిడిఆర్ మండల అధ్యక్షులు సంఘ భరత్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చంటి రమేష్, మండల మైనార్టీ సెల్ నాయకులు మైలానా, నాయకుఉ జమాల్, మక్సుద్‌అలీ, ఏషియన్ పాషా, సాయగౌడ్, దుర్గయ్య, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టిజన్స్‌ను తక్షణమే కన్వర్షన్ చేయాలి

-జిల్లా జెఏసి చైర్మన్ బిఎన్.స్వామికుమార్

**మెదక్ రూరల్, జనవరి 22, ప్రభాత వార్త:**

విద్యుత్ సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్‌ను తక్షణమే కన్వర్షన్ చేయాలని ఆర్టిజన్స్ చైర్మన్ బిఎన్.స్వామికుమార్, కన్వీనర్ సంగు దుర్గేష్‌లు డిమాండ్ చేశారు. మెదక్ డివిజన్ కార్యాలయం వద్ద టీవీఏసీ జేఏసీ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఆర్టిజన్స్ రిలే నిరాహారదీక్షలు బుధవారానికి మూడో రోజుకు చేరాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో గత 20సంవత్సరాలుగా ఎవరికీ ఆటంకం కలిగించకుండా విధులు నిర్వహిస్తున్నామని, అర్హతను బట్టి కన్వర్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మమ్మల్ని గుర్తించిందని కానీ బ్రిటిష్‌కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్‌ను అమలుచేస్తూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఆర్టిజన్స్‌కు వ్యత్యాసం కల్పించేలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్‌లను జూనియర్ లైన్ మెన్‌లుగా ప్రభుత్వం గుర్తించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో జీవనాన్ని గడుపుతున్నామని, కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రజాపాలన ప్రభుత్వం ప్రభుత్వపరంగా అన్ని సౌకర్యాలు కల్పించేలా కన్వర్షన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఆర్టిజన్స్ జిల్లా కన్వీనర్ సంగు దుర్గేష్, సెక్షన్ ఇన్‌చార్జి ప్రదీప్ గౌడ్, సంతోష్ కుమార్, టైగర్ రాజు, కుమార్, సుధాకర్, యేసు తదితరులు పాల్గొన్నారు. ఈనిరాహారదీక్షను టీఆర్‌వీకేఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## అర్హులైనవారికే ప్రభుత్వ పథకాలు

-తహసీల్దార్ నాగజ్యోతి

**నిజాంపేట్, జనవరి 22, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకే ప్రజా పాలన గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ నాగజ్యోతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొత్తపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో తహసీల్దార్ నాగజ్యోతి పాల్గొని సభను ఉద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయ లేకుండా ఉపాధిహామీ పథకంలో 20 రోజులు పని చేసిన వారై ఉన్న వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 12వేల రూపాయలను అందచేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కింద ఏడాదికి 12వేల రూపాయలు అందచేయనున్నామన్నారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులు ఉంటే మీ సేవలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ రఘుపతిరెడ్డి, ఆసియా బేగం, ఏఈఓ వంశీకృష్ణ, పంచాయితీ కార్యదర్శి పొమ్య నాయక్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్


ప్రజాపాలన వార్డుసభ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ తదితరులు

**నర్సాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మెదక్ జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వవార్డులో నిర్వహించిన ప్రజా పాలన వార్డుసభ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర పభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథాకలకు జనవరి 26న ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయ యోగ్యం గల భూములకు రైతు భరోసా, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వ దృఢ నిశ్చయంతో ఉందని తెలిపారు. ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్‌చైర్మన్ నయాముద్దీన్, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, వార్డు ఆఫీసర్‌లు, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

## పిహెచ్‌సిని డిఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ

**ధూళిమిట్ట(మద్దూరు), జనవరి 22,ప్రభాతవార్త :** మద్దూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. పల్వన్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పిటల్‌లో జరుగుతున్న నిర్మాణ పనులతోపాటు రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అలాగే నేషనల్ హెల్త్ ప్రోగ్రాంకు సంబంధించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణ రావు, మెడికల్ ఆఫీసర్ రజిత, సీఎచ్‌వో సూర్యప్రకాష్, నర్సింగ్ ఆఫీసర్ మాధవి, ఫార్మసిస్ట్ సందీప్, ల్యాబ్ టెక్నిషియన్ ప్రశాంత్ పాల్గొన్నారు.

### అర్హులకు పథకాలు అందడం లేదు : గొర్రె శ్రీనివాస్

**చేర్యాల, జనవరి 22, ప్రభాతవార్త :** అసలైన అర్హులకు పథకాలు అందడంలేదని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు గొర్రె శ్రీనివాస్ అన్నారు. బుధవారం చుంచనకోట గ్రామంలో ప్రజాపాలన సభ కార్యక్రమంలో ఆయన పాల్గొని అధికారులను నిలదీశారు. లబ్దిదారులు ఎన్నో ఏళ్లుగా రేషన్‌కార్డులు, పక్కాఇళ్లు, పింఛన్లకోసం దరఖాస్తులు చేసుకున్నటికి వాటిని పరిగణలోకి తీసుకోకుండా వారి ఇష్టారాజ్యంగా ఎంపిక చేశారని తెలిపారు. లబ్దిదారులకు అందాల్సిన పథకాలు అందించడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం తెచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు తీసుకున్నప్పటికి లిస్టులో అసలైన లబ్దిదారుల పేర్లు రాలేదన్నారు. ఇప్పటికైన అందరికి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పండుగ యాదగిరి, గుడ్ల రవి, కర్రె బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి మండల అధ్యక్షుడు సంజీవులుకు సన్మానం


సంజీవులును సన్మానిస్తున్న నాయకులు,తదితరులు

**చేర్యాల, జనవరి 22, ప్రభాతవార్త:** అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు అన్నారు. బుధవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం సంజీవులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపరిచిందన్నారు. ఇందిరాగాంధీ రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చుకుని దేశాన్ని ముక్కలుగా విభజించిందని తెలిపారు. అంతకు ముందు నూతనంగా బిజెపి మండలాధ్యక్షుడిగా ఎన్నికైన సంజీవులును పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బూరుగు సురేష్‌గౌడ్,జనగామ అసెంబ్లీ కన్వీనర్ దండ్యాల లక్ష్మారెడ్డి, సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు ఉమా సురేష్‌రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ నర్ర మహేందర్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాల్‌రాజ్, కురారం బాల నర్సయ్య, అప్పల బాబు, కాశెట్టి పాండు, సిద్దారెడ్డి, ప్రవీణ్, అనిల్, భాను ప్రకాష్‌రెడ్డి, గర్నపల్లి రాజు, కృష్ణమూర్తి, ఆకుల దినేష్, రాజు, మల్లేశం, అరుణ్, బొజ్జ ప్రసాద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ పాలనలో పేదలకు ఒరగబెట్టిందేమిలేదు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**సిద్దిపేట అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్ కార్డు లేని పేద కుటుంబాలకు ఇస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక అర్థం పర్థం లేకుండా విమర్శలు, ఆరోపణలు చేయడం సరికాదని యువజన కాంగ్రెస్ నాయకులు పూజాల గోపికృష్ణ మండిపడ్డారు. బుధవారం సిద్దిపేటలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయం చేస్తూ లబ్దిదారులను తప్పుతోవ పట్టిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సర్కారు ముందుకు సాగుతుంటే మాజీమంత్రి హరీష్‌రావు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. ప్రజలకు మేలు జరిగే ప్రజా పాలన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. సర్కార్‌పై ఆరోపణలు, విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు వంశీ, రాజిరెడ్డి, అనిల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, చెంది శ్రీనివాస్, చోట అజ్మత్, ప్రతాప్, ప్రవీణ్, రితేష్ తదితరులు పాల్గొన్నారు.

### నాచగిరి క్షేత్రంలో ప్రత్యేక పూజలు

**వర్గల్, జనవరి 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ్మాస్వామి క్షేత్రంలో స్వామివారి జన్మ నక్షత్రంను పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించడంతో పాటు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే ఆలయంలో స్వాతి నక్షత్ర హోమం అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పి.విశ్వనాథ్‌శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజన్ ఉన్న నాయకుడు సిఎం రేవంత్‌రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట రూరల్, జనవరి 22, ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయని పనులను కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో చేసి చూపిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేటలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులకు ప్రభుత్వ పథకాలను అందిస్తుంటే బిఆర్ఎస్‌నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అర్హులందరికీ సర్కారు ప్రభుత్వ పథకాలను అందించి తీరుతుందన్నారు. పదేళ్ల పాలనలో ఒక్కరికైన ఒక్క రేషన్ కార్డు ఇచ్చారని బిఆర్ఎస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. కొంత మంది కౌన్సిలర్లు ప్రభుత్వంపై ఆరోపణలు చేసేముందు నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. అనర్హులకు రేషన్ కార్డులు కేటాయిస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు.అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులతోపాటు ఇతర ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి విజన్ ఉన్న నాయకుడని రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ సర్కారుతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే చూసూనఉరుకోమని బిఆర్ఎస్‌నాయకులను హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్,మధు రఘు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ నాయకులు అత్తు

# గ్రామ సభలు ప్రజల కోసమా..ఓట్ల కోసమా!?

### ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారి పేర్లు ఎందుకు లేవు ? గ్రామసభలలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

**హుస్నాబాద్ రూరల్, జనవరి 22,ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం ఇంటింటి సర్వే నిర్వహించి దాని ద్వారా సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందజేస్తామని హామీఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈనెల 26వ తేదీ నుండి రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మొత్తం నాలుగు హామీలు అమలుచేసేందుకు ప్రభుత్వం లబ్దిదారులను ఎంపిక చేసేందుకు ఈనెల 21 నుండి 24 వరకు మళ్లీ సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశించడంతో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో అధికారులు అర్హులను కాకుండా అనర్హులను, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన వారినే ఎంపిక చేశారని గ్రామాలకు వచ్చిన అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. సంక్షేమ పథకాల లబ్దికోసం ప్రభుత్వం మొదట నిర్వహించిన సర్వేలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఎంపికైన లిస్టులో ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇదిలాఉంటే కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ గందరగోళంగా మారింది. సర్వేకు వచ్చిన అధికారులు లబ్దిదారుల వివరాలు వెల్లడించగానే అర్హుల జాబితాలో మాపేర్లు ఎందుకు లేవని, మేము సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోలేదా అంటూ నిలదీయడంతో స్పందించిన మండల వ్యవసాయ అధికారి చదివి వినిపించిన పేర్లు ఎంపికైన వారి పేర్లుకావని, అందులో ఉన్న పేర్లలో ఎవరైనా అనర్హులు ఉంటే మళ్లీ తొలగించడంతో పాటు అర్హులనే ఎంపిక చేయడం జరుగుతుందని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో అధికార పార్టీ నాయకుల పేర్లు, అనర్హుల పేర్లనే ఎంపిక చేశారని ఆరోపిస్తూ బిఆర్ఎస్, బిజెపి, అఖిలపక్ష నాయకులు గ్రామ పంచాయతీ ఎదుట బైటాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాపాలన పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ పార్టీ కార్యకర్తలకే సంక్షేమపథకాలు అందించాలనే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామన్న 6 గ్యారంటీలను పక్కనపెట్టిందని విమర్శించారు.


సముద్రాల గ్రామ పంచాయతీ ఎదుట ఆందోళన చేస్తున్న అఖిలపక్ష నాయకుల

ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా ఓట్లు దండుకోవాలనే ఉద్దేశంతోనే ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చినట్లు నటిస్తుందని, ప్రభుత్వం ఓట్ల రాజకీయాలు మాని ప్రజలకు ఇచ్చిన హామీల మీద దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. అయితే హుస్నాబాద్ మండలంలోని నాగారం, వంగరామయ్యపల్లి, మాలపల్లి, తోటపల్లి గ్రామాల్లో సైతం జరిగిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్లు రేషన్‌కార్డుల కోసం వందల మంది దరఖాస్తు చేసు కుంటే అందులో 10శాతం మందికి కూడా ఇవ్వ కుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకే ఇస్తు న్నారని ప్రజలు ఆరోపించినట్లు తెలుస్తోంది.


మాట్లాడుతున్న బబ్బూరి రజితగౌడ్

### సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలి : కౌన్సిలర్

**గజ్వేల్, జనవరి 22(ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చూడాలని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు కౌన్సిలర్ బబ్బూరి రజితగౌడ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని వారు మాట్లాడారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూసే బాధ్యత అధికారులదే అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలుకావస్తున్నా ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు రాని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవాలి

**కొండపాక, జనవరి 23, ప్రభాతవార్త :** ప్రభుత్వ పథకాలకు ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న లిస్ట్‌లో పేర్లురాని వారు తిరిగి ఈ నెల 26 నుండి నిర్వహించే గ్రామ సభలో దరఖాస్తులు చేసుకొవాలని పంచాయతీ కార్యదర్శి కృష్ణ తెలిపారు. బుధవారం మంగోల్ గ్రామంలలో గ్రామ సభ నిర్వహించారు, కార్యక్రమంలో గజ్వేల్ ఎసిపి పురుషోత్తంరెడ్డి, కాం గ్రెస్ పార్టీ నాయకులు ముష్టం శ్రీనివాస్‌గౌడ్, నర్సింహచారి, ఇందిరమ్మ కమీటి సభ్యులు, యెల్లు శ్రీనివాస్‌రెడ్డి, కొప్పునూరి వీరేశం తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మాత్‌పల్లి గ్రామంలో తహశీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి గ్రామ సభలో పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల, నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తాం

**సిద్దిపేట అర్బన్, జనవరి 22, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దీవెనలు, ఆశీస్సులతో ఎమ్మెల్సీలుగా గెలుపొంది ఉపాధ్యాయులు, నిరుద్యోగుల సమస్యలపై శాసన మండలిలో చర్చిస్తామని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డిలు స్పష్టం చేశారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో నరేంద్రమోడీ సుభిక్ష, ధర్మ పాలన సాగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు దేశంలో 60 యేండ్ల పాలనలలో చేయని అభివృద్ధిని బిజెపి నేతృత్వంలో ప్రధాని మోడీ 10 యేండ్లలో చేసి చూపించారని తెలిపారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉపాధ్యా యులు, నిరుద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు వచ్చారని కాంగ్రెస్ సర్కారు అదే బాటలో నడుస్తుందన్నారు. అవకాశం ఇస్తే ఉపాధ్యాయుల, నిరుద్యోగల సమస్యల సాధనే ధ్యేయంగా పని చేస్తామన్నారు. సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్‌రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షులు రఘువర్ధన్‌రెడ్డి, నాయకులు నవాజ్ సురేష్, శ్రీనాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మురళిధర్, నర్సారెడ్డి, లక్ష్మణ్, బిజెపినాయకులు మార్కండేయులు, కోడూరి నరేష్ పాల్గొన్నారు.

### మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**కోహెడ, జనవరి 22, ప్రభాతవార్త :** గంజాయి, డ్రగ్స్‌వంటి మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్ఐ దామోదర్ అన్నారు. బుధవారం కోహెడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, ఎస్‌హెచ్ఓ పవన్ ఆదేశాలమేరకు విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడంతో శారీరక,మానసిక ఆరోగ్యం చెడిపోయి నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపల్ యాదగిరి, ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ దృశ్యం

### సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దుబ్బాక, జనవరి 22, ప్రభాతవార్త :** ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సిద్దిపేట లోహిత్ సాయి ఆసుపత్రి డాక్టర్ అమిరిశెట్టి భాస్కర్ అన్నారు. మండల పరిధిలోని పోతారం గ్రామంలో బుధవారం డాక్టర్ అమిరిశెట్టి భాస్కర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 300లకు పైగా మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంతా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ భాస్కర్‌ను అభినందించారు.కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్లు తిరుపతిరెడ్డి, చంద్రశేఖర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

**మిరుదొడ్డి, జనవరి 22, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన పసుల కాడి సంధ్య రూ.31,500, ఎం.డి. రహబమోద్దీన్ రూ.13 వేలు. గొట్టం లత రూ.11 వేలు, సత్తు రాజిరెడ్డి రూ.9 వేలు, చెన్నాయి బాలమల్లు రూ. 7500, వరుణ్ సందేశ్ రూ. 10500, గున్నల పర్శరాములు రూ.22500 చొప్పున లబ్దిదారులకు చెక్కులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, దుబ్బాక క్యాంపు కార్యాలయంలో చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,బిఆర్ఎస్ నాయకులు సుకూరి లింగం, గొట్టం భైరయ్య, రమేష్, యాదకృష్ణ తదితరులు ఉన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు : ఎంపిడివో

**జగదేవ్‌పూర్, జనవరి 22 (ప్రభాతవార్త):** అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అందుతాయని జగదేవ్‌పూర్ ఎంపిడిఓ బి.యాదగిరి అన్నారు. మండల పరిధిలోని తీగుల్, బస్వాపూర్, రామచంద్రాపూర్, కొత్తపేట, మునిగడప, అనంతసాగర్, లింగారెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం క్లస్టర్ ఆఫీసర్ల వారీగా గ్రామ సభలు నిర్వహించారు. తీగుల్, రామచంద్రాపూర్ గ్రామసభలలో ఎంపిడిఓ యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, గ్రామ సభలలోనే కాకుండా గ్రామసభ అనంతరం పంచాయతీ కార్యదర్శులకు అర్జీ పెట్టుకోవచ్చని అన్నారు. తీగుల్ మాజీ సర్పంచ్ భానుప్రకాష్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణమోహన్ రావు, ఎంపిఓ ఖాజా మొయినొద్దీన్, ఏఓ వసంతరావు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ యాదగిరి

# రేషన్‌కార్డులకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, జనవరి 22 (ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా బుధవారం గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నర్సయ్యలు 6వ వార్డు నుండి 10వ వార్డువరకు నూతన రేషన్‌కార్డుల దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులను అర్హులైన వారందరికీ అందించేలా చూస్తామన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రజలు కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకోవడాన్ని వినియోగించుకోవాలన్నారు. బుధవారం నిర్వహించిన గ్రామసభలలో 1293 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు బబ్బూరి రజితగౌడ్, కూరాకుల శ్రీనివాస్, ఎంఏ.రహీం, ఉప్పల మెట్టయ్య, కో–ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, తలకొక్కుల దుర్గాప్రసాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

**సంగుపల్లిలో...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సభను బుధవారం సంగుపల్లిలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి గ్రామ సభను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నక్క రేగొండ, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నేత నాగరాజు, బడే సత్యనారాయణ, బాగమళ్ల నర్సింలు పాల్గొన్నారు.


గ్రామసభలో దరఖాస్తు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తదితరులు

**రిమ్మనగూడలో...**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభల ద్వారా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక అర్హుల జాబితా కార్యక్రమాన్ని గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించగా మాజీ సర్పంచ్ వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల లీస్టులో పేర్లు లేనివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు విడతల వారీగా వస్తాయని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణ, ఏఓ నాగరాజు, ఏఈఓ మాధవి, గ్రామ కార్యదర్శి రామ కృష్ణారెడ్డి, టిఏ రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కె.సరళ రఘు, ఏ.కవిత నాగరాజు, మాధవరావు, నారాయణస్వామి, ఎస్.రాజు, కే.శ్రీనివాస్, న్యాయవాది స్వామి తదితరులు పాల్గొన్నారు.


అడిషనల్ కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తున్న బుట్టి సత్యనారాయణ

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో

## అంబేద్కర్ ఫొటోను ఏర్పాటు చేయాలి

**చేర్యాల, జనవరి 22,ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫొటోను ఏర్పాటు చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధానకార్యదర్శి బుట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ తోపాటు ఆయా అధికారులకు మెమోరాండం అందించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో ఆయన ఫొటోను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఆయనతో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా శ్రీకాంత్, నాయకులు మద్దూరి కనకయ్య,బొమ్మల ప్రవీన్,ఎర్ర మనోజ్ పాల్గొన్నారు.

### పొట్లపల్లి నుంచి గుండారెడ్డిపల్లికి బస్సు నడిపించండి

**హుస్నాబాద్ టౌన్, జనవరి 22, ప్రభాతవార్త :** మండలంలోని పొట్లపల్లి నుంచి వయా గుండారెడ్డిపల్లికి ఆర్టీసీ బస్సును నడిపించాలని బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి పాకాల శ్యాంసుందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో మాట్లాడుతూ గతంలో హుస్నాబాద్ డిపోకు చెందిన బస్సు పొట్లపల్లి మీదుగా గుండారెడ్డిపల్లికి నడిచేదని దీనివల్ల పొట్లపల్లిలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యేవారన్నారు. నడిచే బస్సును రోడ్డు సరిగ్గా లేదని అధికరులు ఆపేయడం జరిగిందని చెప్పారు. దీంతో దైవ దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**అక్కన్నపేట, జనవరి 22, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్ఐ విజయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కపూర్‌నాయక్‌తండాలో వాహనదారులు, ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, నివారణ, ట్రాఫిక్ నింబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబందనలు పాటించాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ దరించాలన్నారు. త్రిబుల్ రైడింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, అలాగే, వాహనానికి సంబంధించిన అనుమతి మత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్ కచ్చితంగా వద్ద ఉంచుకోవాలన్నారు.

**ధూళిమిట్టలో...**

**ధూళిమిట్ట, జనవరి 22, ప్రభాతవార్త :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మద్దూరు ఏఎస్సై విజయ్‌కుమార్ సిబ్బందితో కలిసి బుధవారం మండల కేంద్రంలో వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, వాహనాలకు సంబందించి డాక్యూమెంట్లు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఆయన సూచించారు.

**చేర్యాలలో...**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా చేర్యాల పట్టణంలో మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రిస్టోఫర్ లారీ అసోసియేషన్ డ్రైవర్లకు, వాహనదారులకు రోడ్డు ట్రాఫిక్ నిబంధనల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఎఎంవిఐ శ్రీకాంత్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ జితేందర్‌రెడ్డి, కానిస్టేబుల్ విక్టోరియా, హోంగార్డ్ నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్, నర్సిరెడ్డి, ఉస్మాన్ ఫరీద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : ఎఎస్ఐ

**ధూళిమిట్ట, జనవరి 22, ప్రభాతవార్త :** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మద్దూరు ఏఎస్సై విజయ్‌కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థిని,విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి ఆయన తెలియజేశారు. సైబర్ నేరాలు, గుడ్‌టచ్ బాడ్ టచ్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, ఈవి టీజింగ్ నూతన చట్టాల గురించి విద్యార్థులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ పాల్గొన్నారు.

### క్రీడోత్సవ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ


వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ టౌన్, జనవరి 22, ప్రభాతవార్త :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ల జయంతి వేడుకల సందర్భంగా ఈనెల 27 నుండి 30 వరకు క్రీడోత్సవ్ పేరుతో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎబివిపి నగర ఖేల్ కన్వీనర్ అంజి తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఇందుకు సంబందించిన క్రీడోత్సవ్ వాల్ పోస్టర్‌ను సంఘం నాయకులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించే క్రీడలకు పట్టణంలోని పాఠశాలలు,కళాశాలల నుండి క్రీడాకారులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్,నగర సంయుక్త కార్యదర్శి చరణ్,నాయకులు వంశీ,అంజి,కుమార్‌తో పాటు తదితరులు ఉన్నారు.

### ఉపాధ్యాయుల వినూత్న బోధన

**కొండపాక, జనవరి 23, ప్రభాతవార్త :** కొండపాక బాలుర జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో బుధవారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రెండవ రోజు కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయులు వినూత్నమైన బోధన, అభ్యాసన పద్ధతిని తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ బొజ్జ అశోక్, కాంప్లేక్స్ హెచ్ఎం సముద్రాల శ్రీనివాస్, ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మార్గనిర్దేశం చేస్తు అభినందించారు. మహాదేవరాజు ప్రయోగాల గురించి వివరించారు. ఎంఐఎస్ సురేందర్ అపార్డ్ కార్డు జనరేట్ చేయడంలోని సందేహాలను నివృత్తి చేశారు.

## దేవాలయ భూములను రక్షించండి

**వర్గల్, జనవరి 22 (ప్రభాతవార్త):** అన్యాక్రాంతమవుతున్న ఆలయ భూములను అధికారులు కాపాడాలని గజ్వేల్ ఆర్డీవో చంద్రకళకు వర్గల్ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.వర్గల్‌లోని రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయానికి సుమారు 46 ఎకరాల 6 గుంటల భూమి ఉంది. ఆ భూమిని పలువురు కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. అదే అనుగుణంగా కొందరు తమ పేరు మీదికి మార్చుకునే ప్రయత్నం చేస్తూ కొంత భూమిని మార్పు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. దేవాలయ భూమిని రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేవాలయానికి సంబంధించిన భూమి ఇతరులకు రిజిస్ట్రేషన్ ద్వారా బదిలీ కాకుండా నిషేధి జాబితాలో చేర్పించాల్సిందిగా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసిలు ప్రభుదాస్‌గౌడ్, బాలమల్లు యాదవ్, టేకులపల్లి రాంరెడ్డి, మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, యాదగిరిగౌడ్, నాయకులు వేలూరి కృష్ణారెడ్డి, టేకులపల్లి గోవర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, బాగనోళ్ల మోహన్, రాంరెడ్డి, బాల్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.


ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న వర్గల్ గ్రామ నేతలు

## పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

-పి.డి.ఎస్.యు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థిసంఘం నాయకులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 22, ప్రభాతవార్త:**
పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థిసంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డిలోని ఐబి నుండి ర్యాలీగావెళ్లి న్యూ బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ మొత్తం రూ.8214.57 కోట్లు ఫీజులరూపంలో బకాయిలు ఉన్నట్టు తెలిపారు. కొత్తప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1సంవత్సరం పూర్తయినప్పటికీ పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం విచారకరమని అన్నారు. ఈకార్యక్రమంలో పి.డి.ఎస్.యునాయకులు, జిల్లానాయకులు సిద్దు.అనిల్.శ్రీనిధి. మల్లేశ్వరి. శ్రీకాంత్, బన్నీ, నర్సింలు, సాయికృష్ణ, వంశీ పాల్గొన్నారు.

## మహిళా వాచ్మెన్ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానం

**సిర్గాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్లోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో వాచ్మెన్గా విధులు నిర్వహించేందుకు మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారి సంతోషికుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో రాత్రి, పగలు వాచ్మెన్గా సేవలు అందించాల్సి ఉంటుందన్నారు. వాచ్మెన్గా సేవలు అందించేందుకు 10వతరగతి చదివిని వారై ఉండాలని, సెక్యూరిటీ ఏజెన్సీ వాటర్ ట్రైనింగ్ చేసిన వారై ఉండి 18 నుండి 45 సంవత్సరాలలోపు వయసుగల వారైన మహిళా అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈనెల 24వ తారీఖులోగా సిర్గాపూర్లోని కెజిబివి బాలికల పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని ప్రత్యేక అధికారి సంతోషికుమారి సూచించారు.

## డిఫెన్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా మణికిషన్

**టేక్మాల్, జనవరి 22, ప్రభాతవార్త:**
ఆర్డినేన్స్ ఫ్యాక్టరీ మెదక్ నేషనల్ డిఫెన్స్వర్కర్స్, యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. నూతన అధ్యక్షులుగా సుబేదారు మణికిషన్ (టేక్మాల్), ప్రధానకార్యదర్శిగా నరేష్కుమార్రెడ్డి, ఎన్నుకున్నట్లు కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సుబేదారు మణికిషన్ మాట్లాడుతూ మాపై ఉన్న నమ్మకంతో మాకు బాధ్యతలను అప్పగించిన నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని, వారందరికి ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలపరిష్కారానికి కృషిచేస్తామన్నారు. నూతనంగా అధ్యక్షులు, ప్రధానకార్యదర్శిగా, ఎన్నిక కావడానికి సహకరించిన ఇండియా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఇండియన్ డిఫెన్స్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు అశోక్సింగ్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు



గ్రామసభలో మాట్లాడుతున్న బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షులు రఘుగౌడ్

**కంది, జనవరి 22, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ప్రభుత్వం అమలుచేసే ప్రతి సంక్షేమపథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేస్తుందని బ్లాక్కాంగ్రెస్ అధ్యక్షులు రఘుగౌడ్ అన్నారు. మండలపరిధిలోని బేగంపేట్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. గ్రామసభను ఉద్దేశించి రఘుగౌడ్ మాట్లాడుతూ అర్హులై ఉండి మంజూరులిస్టులో తమపేర్లు లేకపోతే, మరోమారు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు రఘుగౌడ్ సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి తారాబాయి, బేగంపేట మాజీ ఉప సర్పంచ్ ఎ.మహేష్గౌడ్, కాంగ్రెస్నాయకులు రామ్సింగ్, శ్రీనివాస్గౌడ్, హరికృష్ణ, వేణుగౌడ్, బాబుగౌడ్, రాజేష్, భూపతి, నర్సింగ్కుమార్, లక్ష్మణ్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల పేరుతో మరో కొత్త నాటకానికి తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం

-బిఆర్ఎస్ రాష్ట్ర యువత అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**గుమ్మడిదల, జనవరి 22, ప్రభాతవార్త:**
గ్రామసభల పేరుతో కాంగ్రెస్ప్రభుత్వం మరోనాటకానికి తెరలేపిందని బిఆర్ఎస్ రాష్ట్ర యువత అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు విమర్శించారు. బుధవారం గుమ్మడిదల మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువత అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలపేరుతో ప్రజలను మభ్యపెట్టేనాటకాలకు తెరలేపిందని విమర్శించారు. గ్రామసభ కార్యక్రమాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎన్నికల హామీలను అమలుచేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పథకాలను అసలైన అర్హులకుకాకుండా తమపార్టీ కార్యకర్తలకే కేటాయిస్తున్నట్లు ఆరోపించారు.

కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్రెడ్డి, జిన్నారం వెంకటేశంగౌడ్, సీనియర్ నాయకులు దేవేందర్రెడ్డి, భాస్కర్రెడ్డి, సత్యనారాయణ, సూర్యనారా యణ, పొన్నాల శ్రీనివాస్రెడ్డి, తుపాకుల రాజు, ఆంజనేయులుయాదవ్, వాసుదేవరెడ్డి, అమ్మగారి సదానందరెడ్డి, జైపాల్రెడ్డి, ప్రవీణ్రెడ్డి, నల్తూరి యాదగిరి, పెంటయ్య, శంకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో బేటీ బచావో బేటా పడావో

**కంది, జనవరి 22, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని మామిడిపల్లిగ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా శిశుసంక్షేమశాఖ మహిళాసాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ జోగప్ప, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, ప్రిన్సిపల్ సుజాత, సూపర్వైజర్ సునీతబాయి, విశాల, అంగన్వాడి టీచర్లు, పాఠశాలసిబ్బంది, విద్యార్థులు, యూత్సభ్యులు, ఆశావర్కర్లు, ఎఎన్ఎం పాల్గొన్నారు.

# విధులకు సర్టిఫికెట్ ఇచ్చారు..పారితోషికం మరిచారు..!

-తొమ్మిది నెలలుగా గడుస్తున్న అందని రెమ్యునరేషన్

-ఆందోళనలో ఎన్నికల విధులు నిర్వర్తించిన అధికారులు



ఎన్నికల సమయంలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఉద్యోగులు

**టేక్మాల్, జనవరి 22, ప్రభాతవార్త:**
ఎన్నికల్లో విధులు నిర్వర్తించిన ఉద్యోగులకు సర్టిఫికెట్ ఇచ్చి పారితోషికం ఇవ్వటం మరిచిపోయిన వైనమిది. తొమ్మిదినెలలు గడుస్తున్నా రెమ్యునరేషన్ అందక ఆందోళనచెందుతున్న ఉద్యోగుల ఆవేదన ఇది. ఎన్నికలవిధులు నిర్వర్తించేందుకు ప్రభుత్వోద్యోగులను వివిధస్థాయిల్లో ఎన్నికల అధికారులుగా నియమించి, ప్రభుత్వం సర్టిఫికెట్లు అందజేసింది. ప్రభుత్వ ఉత్తర్వులమేరకు వారు ఎన్నికల నిధులు నిర్వర్తించినా, వారికి ఇప్పటివరకు ఎన్నికలవిధులకు సంబంధించిన పారితోషికం రాకపోవడంతో అసహనం వ్యక్తం చేసున్నారు. అధికారులు స్పందించి పారితోషికం చెల్లించాలని కోరుతున్నారు. అందులో భాగంగానే అందోల్ నియోజకవర్గ పరిధిలో గతేడాది మే 13న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వర్తించారు. ఎన్నికల విధులు పూర్తయి తొమ్మిది నెలలు పూర్తవుతున్నా ప్రభుత్వం ఇప్పటివరకు విధులు నిర్వర్తించిన అధికారులకు పారితోషికం చెల్లించలేదన్నారు. 16మార్చి 2024నుంచి 13మేవరకు 59 రోజులపాటు విధుల్లో ఉన్నారు.ఎన్నికల్లో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ, వీవీటీ, ఏఈఓలుగా విధుల్లో కొనసాగారు. పారితోషికం విషయమై పలుమార్లు ఉన్నతాధికారులను కలిసి సమస్యను విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటిస్పందన లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల విధులు నిర్వర్తించి తొమ్మిదినెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు తమ రెమ్యునరేషన్ చెల్లించలేదని పలువురు అధికారులు, ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పలుమార్లు అధికారులను కలిసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని వారు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 59రోజులపాటు విధులు నిర్వర్తించామని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎన్నికల సమయంలో అనేక కష్టాలను ఓర్చుకొని ఎన్నికలను విజయవంతంగా పూర్తిచేశామని, బిల్లులను ఆర్థికశాఖకు పంపించామని, రాగానే అధికారులకు చెల్లిస్తామని రోజులు గడుపుతున్నారు. తొమ్మిది నెలలైనా ఎలక్షన్ డబ్బులు ఇవ్వలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసి తొమ్మిదినెలలైనప్పటికి టిఏ, డిఏ అందలేదు. ఎన్నికలు ముగిసి తొమ్మిదినెలలు పూర్తవుతున్నా ఇప్పటివరకు రెమ్యునరేషన్ అందకపోవడం పట్ల అధికారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మళ్లీ స్థానికసంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్నా గత ఎన్నికల్లోని విధులకు సంబంధించిన పారితోషికం ఇంకా రాలేదన్నారు. ఇకనైనా జిల్లాస్థాయి అధికారులు స్పందించి అందోల్ నియోజకవర్గస్థాయిలో విధులు నిర్వర్తించిన అధికారులకు పారితోషికం చెల్లించాలని కోరుతున్నారు.

## ఆదర్శ మున్సిపాలిటీగా తెల్లాపూర్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 22, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని తెల్లాపూర్ మున్సిపాలిటీ ఏర్పాటుచేసి నేటివరకు 200 కోట్లరూపాయలతో పలు అభివృద్ధికార్యక్రమాలు నిర్వహించి ఆదర్శ మున్సిపాలిటీగా తయారుచేశామని ఎమ్మెల్యే గూడెంమహిపాల్రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్పరిధిలోని ఆయావార్డులలో 17కోట్ల 82లక్షల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధిపనులకు ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డి, వైస్చైర్మన్ బి.రాములుగౌడ్లతో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్పరిధిలోని ప్రతివార్డులో కోట్ల రూపాయలతో అభివృద్ధిపనులు చేపట్టినట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, తహసీల్దార్ సంక్రాంతి, కౌన్సిలర్లు బాలాజీ (బబ్లి), పట్లోళ్ల రవీందర్రెడ్డి, శ్రీశైలం యాదవ్, చిట్టి ఉమేష్, సుచరిత కొమురయ్య, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 28న కబడ్డీ జట్ల ఎంపిక

**పాపన్నపేట, జనవరి 22, ప్రభాతవార్త:**
మెదక్జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన పాపన్నపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో ఈనెల 28న సీనియర్ మెన్, సబ్జూనియర్ బాలబాలికల కబడ్డీ జిల్లాజట్లను ఎంపికచేయడం జరుగుతుందని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్లు బుధవారం పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే పురుషులు 85కిలోలలోపు, సబ్జూనియర్ బాలబాలికలు 55కిలోలలోపు బరువు ఉండి 16ఏళ్ల వయసులోపు ఉండాలన్నారు. ఆధార్కార్డు, బోనఫయిడ్ తీసుకుని రావాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు అదిలాబాద్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వైజర్ గోపాల్, సభ్యులు రవి, కుమార్, రాజాగౌడ్, ప్రశాంత్, శ్రీకాంత్, శశికుమార్, సాయిలు, ప్రభాకర్ పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమపథకాలు అందుతాయి



గ్రామసభలో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గరెడ్డి

**పుల్కల్, జనవరి 22, ప్రభాతవార్త:**
అర్హులందరికీ సంక్షేమపథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ప్రభుత్వం పాలనకొనసాగిస్తోందని మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు దుర్గరెడ్డి అన్నారు. బుధవారం మండలపరిధిలోని లాల్సింగ్నాయక్తండాలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు దుర్గరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సభనుద్దేశించి సంక్షేమపథకాలకు ఎంపికైన వారి వివరాలను చదివి వినిపించామని, అర్హులై ఉండి మంజూరు లిస్టులో పేర్లు లేని వారు మరో మారు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్నాయకులు రామచంద్రారెడ్డి, గోవర్ధన్, పంచాయతీకార్యదర్శి, తండావాసులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్



డ్రైనేజి లీకేజీలను అధికారులతోకలసి పరిశీలిస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్రెడ్డి

**రామచంద్రాపురం, జనవరి 22, ప్రభాతవార్త:**
భారతీనగర్ డివిజన్ పరిధిలోని మాక్స్సొసైటీ అండర్గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను బుధవారం జలమండలి అధికారులు, ఇంజినీరింగ్ విభాగంతో కలిసి కార్పొరేటర్ సింధూ ఆదర్శ్రెడ్డి పరిశీలించారు. మ్యాన్హోల్ని శుభ్రం చేసి అవసరమున్న చోట పైపులైన్ సైజ్ పెంచి కొత్త డ్రైనేజి పైప్లైన్ కొరకు ప్రతిపాదనలు పెట్టి సమస్యకు శాశ్వతపరిష్కారం చూపాలని జలమండలి అధికారులకు కార్పొరేటర్ ఆదేశించారు. ఎంఎంటిఎస్ దగ్గర కల్వర్టు పనులకు ప్రతిపాదనలు పెట్టాలని, గుంతలుపూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. తమదృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ వివరించారు. కార్యక్రమంలో జలమండలి డిజిఎం శివకృష్ణ, ఇంజినీరింగ్ అధికారులు ఏఈ దివ్యతేజ, మ్యాక్సొసైటీ కాలనీ డైరెక్టర్లు శ్రీనివాస్, రామరావు, కాలనీవాసులు పాపయ్య, యాదిరెడ్డి, పాటి సత్యనారాయణ, దేవేంద్రచారి, సలీం పాల్గొన్నారు.

## అర్హులైనవారికి సంక్షేమపథకాలు

-ఎఎంసి చైర్మన్ మంతూర్ సుధాకర్రెడ్డి



ప్రజాపాలన గ్రామసభలో మాట్లాడుతున్న ఎఎంసి చైర్మన్ సుధాకర్రెడ్డి

**మునిపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:**
అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎఎంసి చైర్మన్ మంతూర్ సుధాకర్రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తక్కడపల్లిలో బుధవారం నిర్వహించిన గ్రామసభను నిర్వహించి సంక్షేమపథకాలకు ఎంపికైనవారి వివరాలను అధికారులు సభలో చదివి వినిపించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చైర్మన్ సుధాకర్రెడ్డి మాట్లాడుతూ అర్హులై ఉండి మంజూరు లిస్టులో పేర్లు లేనివారు మరోమారు దరఖాస్తులు చేసుకోవచ్చని, కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్ మహబూబ్, మెటర్నటీ అసిస్టెంట్ ఆసిఫ్, అస్పర్, సిద్ధిఖీ, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:**
నాయి బ్రాహ్మణుల సంఘం నూతన సంవత్సరం (2025) క్యాలెండర్ను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అధ్యక్షులు శంకరయ్యస్వామి, సిర్గాపూర్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రవికుమార్, సంఘం బాధ్యులు సాయిలు, గణపతి, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు నరేందర్, సంజీవ్, సుభాష్, రాములు, లక్ష్మణ్, ఆంజయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్లో ఆటల పోటీలు

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 22, ప్రభాతవార్త:**
పట్టణంలోని నారాయణఖేడ్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో బుధవారం విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఆటలపోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.

# డిగ్రీ పట్టా పొందిన యువత ఓటరుగా నమోదు చేయించండి

-అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఈర్ల రాజు



సమావేశంలో మాట్లాడుతున్న అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఈర్ల రాజు

**అమీన్పూర్, జనవరి 22, ప్రభాతవార్త:**
మెదక్-కరీంనగర్-నిజామాబాద్-అదిలాబాద్ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అమీన్పూర్ మండలంలో డిగ్రీపట్టాపొందిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని అమీన్పూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఈర్ల రాజు పిలుపునిచ్చారు. బుధవారం పటేల్గూడలోని బిజెపి కార్యాలయంలో మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. మెదక్-కరీంనగర్-నిజామాబాద్-అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డిని బిజెపి అధిష్ఠానం ప్రకటించిన సంగతి అందరికీ తెలిసిందేనని కార్యకర్తలకు చెప్పుకొచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు కొరకు తమ వంతు బాధ్యతగా బిజెపి కార్యకర్తలు, నాయకులు అమీన్పూర్ మండలంలో ఉన్న డిగ్రీపట్టా పొందిన యువతీయువకులతో పెద్ద ఎత్తున ఓటు నమోదు చేసుకునేలా చూసే బాధ్యత తమందరిపై ఉందని, దీనికై సాధ్యమైనంతవరకు డిగ్రీపట్టా పొందిన పట్టభద్రుల వివరాలు సేకరించి ఓటరుగా నమోదు చేయించాలని అమీన్పూర్ మండల బిజెపి నాయకులకు సూచించారు. అంజిరెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని తెలిపారు.

కార్యక్రమంలో మండల ప్రధాన కార్య దర్శి పన్యాల శ్రీనివాస్రెడ్డి, మండల కోశాధికారి రాకేష్, మండల సెక్రెటరీలు నల్లగోని రాజ్కుమార్ గౌడ్, నిమ్మల శ్రీధర్రెడ్డి, పన్నాల రాజుగౌడ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అనూష, మండల బిసి మోర్చా అధ్యక్షులు మురళికృష్ణగౌడ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ఎల్ఐజి కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ఉద్యోగులు

**జహీరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:**
పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలోని జాతీయరహదారిపైగల జీవితబీమా కార్యాలయం ముందు ఉద్యోగులు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్యూనియన్ జహీరాబాద్ శాఖ ప్రధానకార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తమసంఘానికి చట్టబద్ధ గుర్తింపు ఇవ్వాలని, ఖాళీగా ఉన్న క్లాస్-3, క్లాస్-4 ఉద్యోగులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్చేశారు. పాలసీదారులు తమపాలసీలపై చెల్లిస్తున్న జిఎస్టీని ఎత్తేయాలన్నారు. పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మాణయ్య, సాయిహరి, చంటి, బి.అశోక్, రాజశేఖర్, రామకృష్ణ, నర్సింలు,మదుసూదర్,విష్ణు,మార్కండేయ.జె.జమున పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు అందచేసిన న్యాయవాది



గ్రంథాలయానికి పుస్తకాలను అందచేస్తున్న బార్ అసోసియేషన్ బాధ్యులు

**సంగారెడ్డి టౌన్, జనవరి 22, ప్రభాతవార్త:**
పట్టణంలోని జిల్లాకోర్టు ఆవరణలోని గ్రంథాలయానికి ప్రముఖ న్యాయవాది మహమ్మద్ నిజామొద్దిన్ రషీద్ బుధవారం నూతన క్రిమినల్ మేజర్ చట్టాలకు సంబంధించిన పుస్తకాలను అందచేశారు. భారతీయ న్యాయసంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక సురక్షాసంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యముల చట్టము (బిఎస్ఎ)లతో పాటు భారతరాజ్యాంగం నూతనపుస్తకాలను ఆర్ అసోసియేషన్ గ్రంథాలయానికి గ్రంథాలయ కార్యదర్శి ఆంజనేయులుకు అందచేశారు. ఈ సందర్భంగా న్యాయవాది మహమ్మద్ నిజామొద్దిన్ రషీద్ మాట్లాడుతూ గ్రంథాలయాలు మనసమాజంలో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయన్నారు. గ్రంథాలయాల ఏర్పాటుకు ఒకప్పుడు ఉద్యమాలు జరిగినట్లు గుర్తుచేశారు. గ్రంథాలయాలు జ్ఞానప్రాప్తి భాండాగారాలన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి తమవంతు ఎవరికివారు సహకరించాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు రంజిత్, మనోహర్, రాజశేఖర్, వెంకటేష్, శ్రీనివాస్, భాస్కర్, సుభాష్ చందర్, రవికుమార్, దత్తాత్రి, అదిల్, శ్రీకాంత్, తులసిరాం, చందర్నాయక్, విశ్వంబర్, రామకృష్ణ, చిత్ర, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంవిధాన్ గౌరవ అభియాన్



సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం దృశ్యం

**గుమ్మడిదల, జనవరి 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం బొంతపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలోని దళితవాడలో గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు గుమ్మడిదల మండల బీజేపీ అధ్యక్షుడు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం బుధవారం ఉదయం ప్రారంభించారు. అందులో భాగంగా గడపగడపకు తిరిగి భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను వివరించడం జరిగిందని మండల బీజేపీ అధ్యక్షుడు కావలి ఐలేష్ తెలిపారు. అదేవిధంగా దళితులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏవిధంగా అయితే చిన్నచూపు చూస్తుందో, గతంలోచ ప్రస్తుతం చూపించేటువంటి చవితి ప్రేమను కూడా దళిత కుటుంబాలకు వివరించడం జరిగిందన్నారు. భారతీయ జనతా పార్టీ దళితుల అడుగులో అడుగు వేస్తూ నిత్యం వెన్నంటే ఉంటూ ధైర్యాన్ని చెప్తుందని ప్రత్యేకంగా వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర సీనియర్ నాయకులు గిద్దె రాజు, బూత్ అధ్యక్షులు సంజీవ, యాదగిరి, తుల్జాపురం రాజు, తాళ్ల నరసింహ, రాంచందర్, మల్లేష్ యాదవ్, శివరాత్రి రాజు, సువర్ణ వేణు,సాయికుమార్,అరవింద్,బిజెపికార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, జనవరి 22, ప్రభాతవార్త:**
కొల్చారం మండలపరిధిలోని రాంపూర్, అప్పాజీపల్లి, కొంగోడ్, వరిగుంతం, పోతిరెడ్డిపల్లి తదితరగ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, కొత్త రేషన్కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలపై బుధవారం గ్రామాలలో గ్రామపంచాయతీల ఆవరణలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామసభలను ఆయాశాఖల అధికారుల సమక్షంలో నిర్వహించారు. వరిగుంతం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా విద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి రాధాకిషన్ పాల్గొన్నారు. గ్రామసభలలో పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల పేర్లజాబితాను ఆయాశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యంగారి సంతోష్కుమార్, సొసైటీ చైర్మన్ చిన్నారం ప్రభాకర్లు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందించే పథకాలు అందేలా చూడాలని అధికారులను కోరారు. తమ గ్రామంలో అర్హులైన రైతులకు రుణమాఫీ కాలేదని, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకంలో ఉపాధిహామీ పనిదినాలకు సంబంధంలేకుండా భూమిలేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఈపథకాన్ని అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు శ్రీదేవి, విఠల్, నాగేష్, ఫణీంద్ర కృష్ణ, భూమేష్, పిఏసిఎస్ చైర్మన్ ప్రభాకర్, సంతోష్ కుమార్, వ్యవసాయాధికారులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.